మీ వృత్తిలోగాని, వ్యాపారంలోగాని పెద్దగా పరిగణించదగిన యిబ్బందులేవీ కలుగవు. ఉద్యోగాలు సాఫీగా సాగిపోతూనే ఉండగలవు. కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ ఈవారం మీకు విశేషమైన విజయం లభించదనే నమ్మకం కల్గించు వీలున్నది ఈ చెప్పాల్సిఉంది సోమ, మంగళవారాలు అంతగా బాగుండవు. మిగిలిన రోజులలో మీకున్న యిబ్బందులన్నీ తొలగి పోవటమూ, మీ ఆర్థిక పరిస్థితి చక్కబడటమూ జరుగుతూనే ఉండవచ్చు తలవని తలంపుగా ఏవో బాధ్యతలు పైనబడటం వల్ల హాటిని సక్రమంగా నిర్వర్తించాలని ప్రయత్నించటంలో మీకు విశ్రాంతి కొరవడే వీలున్నది మీ ఆర్థిక పరిస్థితి సామాన్యంగా సంతృప్తికరంగానే ఉంటుంది మీబంధు మిత్రులు కొందరు మీఎడలగాని, యితర పెద్దల ఎడలగాని అసభ్యంగాప్రవర్తించి మీకు కోపం తెప్పించే వీలున్నది మీ కుటుంబములోని వ్యక్తులతో కూడా మీకు కొంత చేదాభిప్రాయాలు ఏర్పడవచ్చు అయినా మీ సహనం మీ మనస్సుకు కొంత శాంతి నిస్తుంది.

### కన్య

(ఉత్తర 2 3,4, హస్త, చిత్త 1,2)

మీ చేతిలో కొలదిగానైనా డబ్బు లేకపోయినా మీరు యిబ్బంది పడాల్సిన అవసరంమాత్రం ఉండదు. మీ కార్యక్రమాలలో లోపం కలగకుండా చేయగలిగేట్లు ఎప్పటికప్పుడు ఏదో రీతిగా మీ చేతిలోనికి డబ్బువస్తూనే ఉంటుంది మీ వృత్తి వ్యాపార,ఉద్యోగాలు నిరాటంకంగా సాగిపోతాయని చెప్పటంలో సందేహము లేదు, మీ కుటుంబములోని వ్యక్తుల ఆరోగ్య పరిస్థితిలో కొలదిలోపం కలగడం మినహాగామీకునిరుత్సాహకరమైన పరిస్థితులేవీ మీకీవారంలో కనుపించవు. మీకు సంబంధించిన అన్ని విషయాలలోనూ, మీబంధు మిత్రులూ మీకుటుంబమందలి వ్యక్తులు మీకు తమ సంపూర్ణ సహకారాన్ని అందజేయగలుగుతారు. మీరు తలపెట్టిన కార్యక్రమాలలో చాలాభాగం వారం మధ్యలో శుభఫలితాలు నీయగలవు. వారాదిలోనూ వారాంతంలోనూ మీ ఆరోగ్య పరిస్థితిలో కొలదిలోపంఉన్నట్టు కనపించినా మీ మనశ్శాంతికేమీ భంగముండదు.

### తుల

(చిత్త 3.4, స్వాతి, విశాఖ 1,2,3)

సర్వ సాధారణంగా ఈవారంలో మీరు చేసే ఏ ప్రయత్నమూ విఫలంకాదనే చెప్పాల్సి ఉంది. మీ ఆరోగ్యం కొలది దెబ్బతినే పాపకాశం ఉన్నా, దాన్ని అంతంగా పరిగణించాల్సిన అవసరం ఉండదు. వారమధ్యలో అనుకోని విధాలుగా అధిక ధనవ్యయం మూటింపబడుతూంది అయినా మీరు పకొంత యినా డబ్బు మిగుల్చుకోవీలే కనబడుతున్నది. మీవృత్తి, వ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని పురోగమిస్తుంటాయనిచెప్పటంలోసందేహంలేదు.కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ తప్పక మీకు విజయం లభించగలదు. మీకుటుంబ విషయాలు మీకు అత్యంత ఆనంద దాయకంగా ఉండగలవు. వివాహాది శుభకార్యాలలో పాల్గొని మీ మనస్సును ఉల్లాసంతో నింపుకొనే పాపకాశం ఉంది కొన్ని విలువైన వస్తువులను కొనుగోలు చేయటమూ విలాసాలను అనుభోగం చేయటమూ జరుగగలదు. మీకీ వారంలో మీ పారస్వత కళాభినివేశంవల్ల మంచిపేరు ప్రఖ్యాతులు రాగల పాపకాశం ఉంది.

### వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొలది జాగ్రత్తగా వ్యవహరించగలిగితే మీరు తలపెట్టిన ప్రతికార్యమూ నిర్విఘ్నంగా కొనసాగగలుగుతుంది మీ యింటిలోగాని మీ ఆఫీసులోగాని మీరు శ్రమించి పనిచేయవలసి ఉండినా అది మీకు చివరికి సంతృప్తి నీయగలదిగా ఉంటుంది. ఈ వారంలోని ఎక్కువ భాగంలో మీ మనస్సుకు ఆనందోత్సాహాలులభించగలవు.ఆర్థికవిషయంలో అంతగా విజయంలభించక పోవచ్చును కాని మీకేవిధంగానూ నిరాశ మాత్రం కలుగదు. పై చెప్పు మీవృత్తివ్యాపారం ఉద్యోగాలలో మంచి మార్పులకోసం వృద్ధ విశ్వాసంతో మీరు ప్రయత్నించటం జరుగగలదు ఉద్యోగాలలోనున్నవారు మాత్రం వారి ఉన్నతాధికారులతో సంప్రతించినప్పుడు కొలది జాగ్రత్తగా వ్యవహరించటం అవసరం. మీ కుటుంబ పరిస్థితులు సామాన్యంగా సౌఖ్యదాయకంగానే ఉంటాయి మీ బంధుమిత్రులు మీకు మంచి సలహాలు నీయగలుగుతారు.

### ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

సాధారణంగా మీరీవారంలో ఏ విధమైన ఇబ్బందికీ గురికావాల్సిన అవసరం ఉండదు మీరు ఆశించిన రీతులుగానే కాక, అనుకొనని విధాలకూడ మీ చేతికి డబ్బు అందే పాపకాశం ఉన్నది. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు సరితి పురోగమించ గలవు. మీ కుటుంబములోని వ్యక్తులు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ తమ సహాయాన్ని మీకు అందజేయగలరు. మీ కుటుంబ వాతావరణం మీకెంతో ఆనందదాయకంగా ఉంటుందనటంలో సందేహంలేదు మీ బంధు మిత్రులవలన కూడా మీకు అనేక రీతుల లాభం కలిగే వీలున్నది. మొదటి మూడురోజులలో మీరుచేసే ప్రయత్నాలు విశేషమైన ప్రయోజనం కనబడకపోయినా బాధపడవలసిన అవసరం లేదు క్రమంగా మీరు తలపెట్టిన ప్రతిఒక్కపనీ ఘనవిజయాన్ని సాధించగలుగుతుంది మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ ఏ కొలదిగానైనా అభివృద్ధి సాధింపబడుతుంది.

### మకరం

(ఉత్తరాషాఢ 2 3.4, శ్రవణం ధనిష్ఠ 1,2)

మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో నిష్కారణంగా ఏవో చిక్కులు పొడసూపవచ్చు ఆర్థికమైన యిబ్బంది కూడా యీ వారంలో తప్పక పోవచ్చును ఏదో ఒక కారణంచేత మీమనస్సు ప్రశాంతిని కోల్పోయే పాపకాశమేకనబడుతున్నది. మీ ఆరోగ్య విషయంలో తగినంత జాగ్రత్త వహించటం చాలా అవసరం. కుటుంబ విషయాలలో కొలదిగా భేదాభిప్రాయాలు ఏర్పడినా వాటివల్ల మీకు ఎక్కువగా బాధపడవలసిన అవసరం ఉండదు. అప్పుడప్పుడు మీ కుటుంబములో కొన్నిసౌఖ్యహేతువులైన సంఘటనలుకూడా జరుగగలవు. కొన్ని విషయాలలో ఎక్కువ అనుకూలత కనుపించకపోవచ్చు. స్పెక్యులేషన్ ఏ మాత్రమూ శుభదాయకం కాజాలదు వారాంతంలో మీ యిబ్బందులన్నీ తొలగి మీ మనస్సుకు ఆనందోత్సాహాలు లభించగలవు, పారస్వత కళా సంబంధమైన వ్యాసంగంవల్ల మీ మనస్సుకు ప్రశాంతి లభించగలదు.

### కుంభం

(ధనిష్ఠ 3 4 శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3)

మొదటి మూడు రోజులు మాత్రమే ఏ విషయంలోనైనా మీకు అనుకూలమైన వాతావరణం లభిస్తుంది. మిగిలిన రోజులలో మీరు ఏదో విధంగా మనోవ్యథకు గురికాక తప్పదనే చెప్పాల్సి ఉంది. మీరేవైనా విషయాల్లో యిదివరలో తొందరపడి వ్యవహరించినట్లయితే వాటిని వెంటనే పరిదిద్దుకొని యితరులయొక్క అభిప్రాయాన్ని కోల్పోకుండా జాగ్రత్తపడటం అవసరం. మూర్ఖత్వంవల్ల మీ బంధువర్గంలోనూ, సమాజంలోనూ అవమానకరమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి ఉండవచ్చు. ఈ వారంలో ఎక్కువ భాగంలో మీ కుటుంబ, ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా ఉండజాలవు స్త్రీ పురుష సంబంధమైన విషయాలలో ఏ కొలది తొందరపాటుగావ్యవహరించినా మీకు అపఖ్యాతి, అనారోగ్యపరిస్థితులు ఎదురుకాగల పాపకాశం ఉన్నది. పాధ్యమైనంతవరకూ పెద్దల అభిప్రాయాలకు వ్యతిరేకంగా మెలగకుండా మిమ్మల్ని మీరు కట్టడిలో ఉంచుకొనటం అవసరం

### మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర,రేవతి)

సమాజంలో ఉన్నతస్థాయిని పాధించుకున్న వ్యక్తులవల్ల మీకు ఆసేక విధాల సహాయం లంభించే వీలు ఈ వారంలో ఉన్నది. మీ పేరు ప్రఖ్యాతులు, పలుకుబడీ, తగినంతగా వృద్ధి చెందటం చేత మీ మనస్సుకు పరిపూర్ణమైన సంతృప్తి లభించగలదని చెప్పాల్సి ఉంది మీ ఆర్థిక పరిస్థితి మీకు చాలా పోత్రాహాన్నిచ్చేదిగా ఉంటుందనటంలో సందేహంలేదు. మీ ఆరోగ్యం చాలా బాగుంటూ మీకు అన్ని విధాలా ఆనందాన్ని ప్రసాదించగలుగుతుంది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని పురోగమించగలవు. కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్ లోనూ విజయం మీకే లభించగలదు. మీ బంధుమిత్రులు మీకు అన్ని విధాలా సహకారాన్ని అందించగలుగుతారు. మీ కుటుంబ విషయాలలో కూడా మీకు తప్పక సంతృప్తి లభించగలదు.

### మీ ప్రశ్నకు జవాబు

1. ఎస్ దేవాసింగ్, ఆదిలాబాదు:- ఏప్రిల్ లో గాని, ఆగస్టులోగాని

### కూపను

| | | | | |
|---|---|---|---|---|
| పేరు | .... | .... | .... | .... |
| జననస్థలము, సమయము తేదీ | .... | .... | .... | .... |
| ప్రశ్న ప్రాయుచున్న | .... | .... | .... | .... |
| సమయము, తేదీ | .... | .... | .... | .... |
| ప్రస్తుతపు వృత్తి, మరియు | .... | .... | .... | .... |
| చిరునామా | .... | .... | .... | .... |
| ప్రశ్న | .... | .... | .... | .... |

(మీ జాతక చక్రము ఉన్నయెడల దీనితో జతపరచండి)

గమనిక: ఇన్స్టిట్యూట్ కార్యాలయానికి నేరుగా పంప ప్రార్థన

# భారతదేశంలో చమురు నిక్షేపాలు

జవహర్ లాల్ నెహ్రూ తమ "ప్రపంచ చరిత్ర"లో ఇలా రాశారు: "చమురుకీ, పెట్రోలుకీ ప్రాధాన్యం పెరుగుతోంది. ఇది సామ్రాజ్యవాద విధానాలలో మార్పును తీసుకువస్తోంది. నిజానికి ఆధునిక సామ్రాజ్యవాదం ఒక్కొక్కప్పుడు 'ఆయిల్ ఇంపీరియలిజం' అని పిలువబడుతోంది.

ప్రపంచంలో మూడవ లభించే ప్రాంతాల విషయంలో ఇది నిజమే. చమురు దొరికే దేశాలలో చమురు కంపెనీలు ప్రభుత్వాలకు అతీతులైన ప్రభుత్వాలుగా వున్నాయి ఆకంపెనీల దుష్టప్రచారం ప్రభుత్వాలు నెలకొల్పబడుతున్నాయి, కూలదోయబడుతున్నాయి. ఆకంపెనీల చేతనే ఆర్థిక వ్యవస్థలు నిర్మింపబడుతున్నాయి, నాశనం గావింపబడుతున్నాయి.

"చమురు సామ్రాజ్యవాదం"లో ఇది ఒక అంశం మాత్రమే రెండవది చమురును దిగుమతి చేసుకునే దేశాలను అది తన ఇష్టం వచ్చినట్టు బెదిరించి దోచుకుంటోంది ఒక్కొక్క సంవత్సరమే గడచిన కొద్ది ప్రతి దేశ జీవితంలోనూ చమురుకు ప్రాధాన్యత హెచ్చుతోంది చమురు సరఫరా కాకుండా నిలించడం ద్వారా అంతర్జాతీయ వ్యాపార కూటములు ఏ ప్రభుత్వాన్ని అయినా పడేకాళ్ళబేరానికి రప్పించగలవు.

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించేటప్పటికి దేశంలో ఒకేఒక చమురు ఉత్పత్తి ప్రాంతం వుండేది. అదేఅస్సామ్‌లోని దిగ్బోయ్. అది పాలుకు 5 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్‌ను ఉత్పత్తి చేస్తూ వుండేది. అదే సమయంలో దేశానికి 25 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ అవసరంవుండేది 1960వాటికి దేశంలో చమురు వాడకం ఎన్నో రెట్లు ఎక్కువ అయింది తత్ఫలితంగా భారతదేశం ఇతర దేశాలనుండి మూడె దిగుమతి కోసం పాలీనా 70 నుండి 100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలసి వచ్చింది.

ఈ సందర్భంలోనే కీర్తిశేషులయిన భారత ప్రధాని, జవహర్ లాల్ నెహ్రూ భారతదేశం చమురు విషయంలో అనుసరించవలసిన విధానాన్ని రూపొందించారు. ఆయనిలా అన్నారు మన దేశంలోనే చమురు ఎక్కడ దొరుకుతుందో తెలుసుకోవడం, దాని ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడం చమురుకోసం ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వతంత్రంగా వుండటం మన కర్తవ్యం".

### తొలి విజయాలు

కాని భారత దేశంలో మూడె ఎక్కడ దొరుకుతుంది? చాలా మంది విదేశీ నిపుణుల అభిప్రాయంలో భారత భూమిలో చమురు ఎక్కువలేదు. 1958 లో భారత దేశంలో చమురు కోసం సర్వే జరిపిన ఒక విదేశీ నిపుణుడు. "అయిల్ ఎండ్ గ్యాస్"అనే అమెరికన్ పత్రికలో వ్యాసం రాస్తూ, భారత దేశంలో ఏ ప్రాంతంలోనూ కూడా తగినంత చమురు దొరికే ఆశలు లేవు అన్నాడు. కాని భారత ప్రభుత్వంచే ఆహ్వానింపబడిన సోవియట్ నిపుణుల అభిప్రాయం అందుకు పూర్తి విరుద్ధంగా వుంది. చమురుదొరికే మండలం ఇరాన్ నుంచి బర్మావరకూ వ్యాపించి వుందనీ అందుచేత ఆ మండలం క్రిందికి వచ్చే భారత దేశంలోకూడా చమురు సమృద్ధిగాలభించక పోవడానికి కారణం లేదనీ వారి అభిప్రాయం వారి కోస్యం పరిణామైనదేనని రుజువైంది 1958 సెప్టెంబర్ నెలలో కాంబేలో మూడె నిక్షేపాలు కనుగొనబడ్డాయి. (తరువాత పరిశోధనలలో అక్కడ మూడె కంటే ఖనిజవాయువే ఎక్కువగా లభిస్తుందని తెలిసింది.) 196 మే నెలలో అంకేశ్వర్ వద్ద 1960 జూలైలో కలోల్ వద్ద 1960 డిసెంబరులో రుద్రసాగర్ (అస్సాం) వద్ద 1964 ఆగస్టులో జాఖ్వా (అస్సాం)వద్ద చమురు నిక్షేపాలు కనిపెట్టబడ్డాయి

సోవియట్ నిపుణులు యీ కొత్త చమురు నిక్షేపాలను కనిపెట్టడమేగాక 70 లక్షల టన్నుల మూడెకంటె ఎక్కువ రిజర్వులు వుండవని భావింపబడే దిగ్బోయ్, నహర్కాటియా (అస్సాం) ప్రాంతంలో 4 కోట్ల టన్నులు రిజర్వులున్నాయనికూడా తెలుసుకున్నారు.

చమురువిషయంలో స్వయం పోషకత్వాన్నింకా సాధించవలసి వున్నప్పటికీ భారత, సోవియట్ నిపుణులు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. అంకేశ్వర్‌లో చమురు లభించేదని తెలుసుకున్న 14 నెలలలోనే అక్కడ చమురు ఉత్పత్తి ప్రారంభింపబడింది. రోజుకు 200 టన్నుల ఉత్పత్తితో ప్రారంభమైన

### ప్రీతపసింగ్ మాన్‌చందా

అంకేశ్వర్ చమురు పరిశ్రమను ఇప్పుడు రోజుకు 2800 టన్నుల చమురును ఉత్పత్తి చేస్తోంది అంతర్జాతీయమార్కెట్‌లో ఇప్పుడు క్రూడ్ ఆయిల్ కున్న ధర ప్రకారం (టన్ను 82రూపాయలు) అంకేశ్వర్ పరిశ్రమ రోజుకి 18 లక్షల 46 వేల రూపాయల విదేశీ మారకాన్ని పొదుపు చేస్తూంది.

### అభివృద్ధికి అవకాశాలు

భారత దేశంలో చమురునిక్షేపాలను కనిపెట్టడానికి మంచి అవకాశాలున్నాయి, భారత దేశంలో భూగర్భ పరిశోధనలు జరిపిన సోవియట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇక్కడ మూడె నిక్షేపాలుండడానికి ఎక్కువ అవకాశం వుంది.

ఉదాహరణకు ఎకడమీ ఆఫ్ సయన్స్ ప్రోఫెసర్ భారతదేశంలో, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలోనూ గంగానది లోయలోనూ చాలా చోట్ల మూడె దొరుకుతుందనే అభిప్రాయం వెల్లడించారు.

సోవియట్ అనుభవాన్ని బట్టి హిమాలయ పర్వతాలకు దక్షిణాన వున్న ప్రాంతంలో చమురు సమృద్ధిగా లభించేప్రదేశాలున్నాయని గట్టిగా చెప్పవచ్చు. యూరల్ పర్వతాలలోను నైరీయర్‌లోను జరిపిన పరిశోధనలలో సోవియట్ నిపుణులకు భారతదేశంలోహిమాలయాలకు దక్షిణాన వున్నలాంటి భూమి పొరలలాంటివే కనిపించాయి. అటువంటి ప్రదేశాలలో మూడె దొరకడం చాలా కష్టంగా భావింపబడుతూ వుండేది. కాని సోవియట్ నిపుణులు అవలంబించిన పరిశోధనలు పద్ధతులు సోవియట్ భూగర్భశాస్త్రజ్ఞులూ ఇంజనీర్లూ అభివృద్ధిచేసిన డ్రిల్లింగు పద్ధతులూ అలాంటి ప్రదేశాలలో మూడె నిక్షేపాలను తవ్వితీయడంలో అద్భుతమైన విజయాలను సాధించాయి.

భారత ప్రభుత్వపు చమురు, ఖనిజవాయు కమిషన్‌లో చాలా సంవత్సరాలనుండి పనిచేస్తూన్న సోవియట్ నిపుణుడు డాక్టర్ కాలినిన్ అభిప్రాయం ప్రకారం చమురు లభించడానికి కావలసిన భూగర్భ పరిస్థితులన్నీ భారత దేశంలో వున్నాయి. ఆయన అభిప్రాయంలో గంగా మైదానంలో ఎక్కువ మూడె లభించవచ్చు.

అదేగాక బంగాళాఖాతంలోనూ, అరేబియా సముద్రంలోనూ తీరానికి దగ్గరలో చమురులభిస్తుందని తెలుసుకోబడింది అక్కడ. తీరానికి దగ్గరలో సముద్రపు అడుగున చమురు ఖనిజవాయువు వున్నాయని తెలిపే మట్టు పేరుకుని వుంది. సోవియట్ నిపుణుల అభిప్రాయంలో యీ మట్టు మెక్సికో సముద్ర శాఖలోవుండే మట్టును చాలావరకు పోలీవుంది ప్రపంచంలో మూడె సమృద్ధిగా లభించే ప్రాంతాలలో మెక్సికో సముద్రశాఖ ఒకటి ఈ సందర్భంలో బంగాళాఖాతంలోనూ, అరేబియా సముద్రంలోనూ సోవియట్ పీస్మెన్ వెక్ "ఎకడమిక్ ఆర్కాంజిలిస్కీ" జరిపిన పరిశోధనలు సోవియట్ నిపుణుల అభిప్రాయం పరిశోధనేనని రుజువు చేశాయి భారత దేశంలో చమురు లభించే ప్రాంతాలు సముద్రంలోకి కూడా వ్యాపించి వున్నందువల్ల దానికోసం తీవ్రమైన పరిశోధన జరగాలని కూడా డాక్టర్ కాలినిన్ చెప్పారు.

ఇటీవల సోవియట్ నిపుణులు అండమాన్, నికోబార్ దీవులలో ప్రాథమిక సర్వే జరిపారు. ఆ దీవుల లో కూడ చమురు, ఖనిజ వాయు నిక్షేపాలు దొరుకుతాయని వారెంతో ఆశతో వున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వే చేసి వచ్చిన తరువాత డాక్టర్ కాలినిన్ ఆ దీవులలో చాలా మంచి చమురునిక్షేపాలున్నాయనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇంకా విస్తృతమైన సర్వే జరుపవలసిన అవసరం వుంది.

చమురుకోసం జరిపిన పరిశోధనలో భారతదేశం ఇంతవరకు అదృష్టవంతురాలనే చెప్పాలి. గుజరాత్ ప్రాంతంలో తవ్వబడె మూడెబావులు ప్రపంచంలోని ఉత్తమమైన బావులలో కొన్ని అవుతాయి. కాని భవిష్యత్తులో, భారత దేశం పరిశోధనను తీవ్రం చేయాలి. ఎక్కువ మూడెబావులు తవ్వాలి సోవియట్ భూగర్భ శాస్త్రజ్ఞుడైన ఎకడమిషియన్ లోగ్వనోవ్, ఇటీవల సోవియట్ భూమి రౌండ్ టేబుల్" సమావేశంలో చెప్పినట్లు ఒక ప్రాంతంలో మూడె దొరుకుతుందా లేదా అని తెలుసుకోటానికి ముందు వేలకొలది రంధ్రాలు వేసి చూడాలి. కాని ఒక విషయంమాత్రం నిజం. ఇదివరలోవున్న అభిప్రాయాలకు భిన్నంగా భారత దేశంలో మూడెలభించే ప్రాంతాలు చాలా వున్నాయని, సోవియట్ నిపుణులూ, వారితో కలిసి పనిచేస్తున్న భారతీయ మిత్రులూ రుజువుచేశారు. ఇటీవల జరిగిన భారత-సోవియట్ సంయుక్త పరిశోధనలు, మూడెలభించే ప్రాంతాలను మరింత విస్తృతపర్చాయి. ఈ అనుభవాన్నంతటినీ భారతదేశమే వినియోగించుకోవాలి.

# పతిత - పావని

(శివ పేజీ తరువాయి)

తన కృతజ్ఞతకుపమానించేది.

ఆవాడు ఆదివారం రాధ వంటలో నిమగ్నమై ఉంది. బయటనుంచి వస్తూనే క్రోధపుడు ఉత్సాహంతో "రాధా!" అంటూ లోపలికి ప్రవేశించాడు. రాధ వంట గది మంచి ఆతృతతో ఎదురు వచ్చింది

"మొదటిజీతం అందుకున్న డబ్బుతో మనం ఈ రోజు సరదాగా బులాజికల్ పార్కుకు వెళ్లాలి."

"రానంటే మాత్రం విడిచి పెడతారా!"

"కానని అనవని వాకు తెలుసుగా."

అతని ఉత్సాహాన్ని తగ్గకుండా తిలకిస్తున్న రాధ అతని విశాల హృదయానికి అతడణంలో కృతజ్ఞత చెప్పుకుంటూ ఉండలేక పోయింది."

"ఇప్పుడే కాదు జన్మ జన్మాలకు మీ మాటకు ఎదురు చెప్పలేను. మీ త్యాగం హృదయ సౌకర్యమైన గుర్తుకు వచ్చిన ప్పుడల్లా మీ వంటి వారు వాకు పతిగా లభించినందుకు మనస్సుఆనందంతో పరవశం చెందుతుంది. నా జీవిత ఉద్ధారకులు".

"ఎప్పుడూ అవే మాటలా రాధా! నీవా విషయాలు మరచిపోయేలాలేవు"

"ఎలా మరువ గలను చెప్పండి"

"రా గతంమర్చి పొమ్మని ఎన్నిసార్లు చెప్పాను" కృతజ్ఞత వల్ల చక్కిళ్ళపై కారిన కన్నీటిని తుడుస్తూ అనునయించాడు.

* * *

కొన్ని నెలలు గతించాయి. మాధవునికి ఆఫీసులో మిత్ర బృందం ఎక్కువైంది కొంత మంది పన్నిహిత మిత్రులు తన ఇంటికి రావటం కూడా ప్రారంభమయింది సహజసౌందర్యవతి అయిన రాధ నగర వాతావరణంలో వాగరిక వనితా రూపాన్ని సంతరించుకోవటంతో ఆమెలందం ద్విగుణీకృతమై చేదీవ్యమానంగా ప్రకాశిస్తుంది రాధను చూసిన మాధవుని మిత్రులు ఆమెపొకు మార్యాన్ని, మాధవుని అదృష్టాన్ని స్తుతించని రోజులేదు.

మూర్తినుండి అప్పుడప్పుడు మాధవ కృష్ణకు ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. వారి మాతన దాంపత్య విషయాలను మూర్తికి వివరిస్తూవేఉన్నాడు మాధవుడు జవాబులు. వారి ఆదర్శ దాంపత్యానికివాకులర్పిస్తూనేఉన్నాడు మూర్తిలేఖా వాహినిలో. ఎలాఅయినా ఒకసారి హైదరాబాద్ వచ్చి తమ అతిథ్యం స్వీకరించాలని పంపుకున్నాడు అహ్వానాన్ని ఉభయులూ. సమయం వచ్చినప్పుడు తప్పక వస్తానని జవాబు వచ్చింది మూర్తి నుంచి.

* * *

శశిధరుడు హైదరాబాద్‌లోనే ఒక ప్రైవేట్ కళలో పనిచేస్తున్నాడు అక్కడ పలచగా, ఎర్రని మేనిఛాయతో ఆకర్షనీయంగానే ఉంటాడు. ఒకవైపు ఉంగరాల జుట్టు అతని రూపాన్ని మరింత మెరుగు పరుస్తుంది. అతనివస్త్రధారణను బట్టి విలాస పురుషుడనీ, స్త్రీ వ్యామోహుడనీ అవగతమవుతుంది. నీళ్ళ ప్రాయంగా ధన దుర్వినియోగంలో పెట్టేంది వేరు. ఏ మార్గమైనా డబ్బు సంపాదించటం,విలాసంగా జీవించాలా లేకుండా ఖర్చుపెట్టటమే అతని పరమావధి. స్త్రీలను లొంగదీసుకొనే సంభాషణా పటిమలో అందెవేసిన చెయ్యి.

మాధవుడూ, రాధా సాయం సమయంలో వాహ్యాళికి టాంకుబండ్ మీదకు వచ్చిన దృశ్యం చూసిన శశిధరుడు వారికి తెలియకుండానే వారిని అనుసరించాడు. మొత్తం మీద వారి ఇల్లును గుర్తు పెట్టుకుని కాని వారిని విడువ లేదు.

మరుసాడు మాధవుడు ఆఫీసుకు వెళ్లిన తర్వాత రాధ అన్నంతిని పాదాన్లు పట్టుకుని, తన మెట్టిక్ పుస్తకాలు ముందు పేనుకు కూర్చున్నది.

తలుపు కొడుతున్న చప్పుడుతో సంతయిస్తూనే తలుపుతీసి తీయటంతోనే అచేతనా స్థితిలో నిలబడి పోయింది కొన్ని క్షణాలు శశిధరుడు రాధ తలుపు తీయగానే ఇంటిలో ఎవరూ లేరన్న ధీమ

# చిత్రభూమి

## చలన చిత్రోత్సవం నేర్పిన గుణపాఠాలు

(గతవారం తరువాయి)

అభినయంలోకాని చిత్ర నిర్మాణంలోకాని ఒక అనిర్వచనీయమైన ఆనందాన్ని కలిగిస్తూ ఒక ఉత్తమ కవితాఖండాన్ని చదివిన అనుభూతి వంటిది ఇటాలియన్ చిత్రం "యంగ్‌నస్" (పడుచు వయ్యాసిని) కలిగించింది. దీనికి కూడా ఒక బహుమతి యిచ్చారు. దీనిలో నలభై యేండ్లు నిండిన యాంటోనియో అనే ఉద్యోగి రోజూ ఒకపడుచు అమ్మాయిని బస్‌స్టాప్‌లో చూస్తాడు. ఆమెతో పరిచయం ఏర్పరచుకొని పెండ్లి చేసుకోవాలని నిశ్చయం చేసుకొంటాడు. కాని అతనిని ప్రేమించే "అన్నా" అనే మరొక యువతి ఉంటుంది. ఆమెను విడిపించుకోవాలి. ఈ పడుచుఅమ్మాయి 18 యేండ్ల పిల్ల. తనతో వివాహం చేసుకోవడం, సాధ్యమా? ఈప్రశ్న వాళ్ళిద్దరినే కాదు. ఆపిల్ల తల్లిదండ్రులను కూడా బాధిస్తుంది. ఆ అమ్మాయి చెప్పకుండా మరొకచోటికి బదిలీ చేయించుకొంటుంది యాంటోనియోవాళ్ళూరు వెళ్ళి తల్లిదండ్రులతో ప్రస్తావిస్తాడు. వాళ్ళు ఈ పెళ్ళికి ఒప్పుకుంటారు. తరవాత అతడు తన పడుచుపిల్ల దగ్గరికి వెళ్తాడా? ఈప్రశ్నతో చిత్రం ముగించారు.

ఈ చిత్రం ఒక భావగీతిక లాగున మనోహరంగా ఉన్నది. ఇటలీ తర్వాత ఇలాంటి చక్కని చిత్రాలు తీసిన దేశాలు పోలెండు, స్వీడన్, జపాను. పోలియోగూర్చి మంచిఉత్కంఠకలిగించే చక్కనిచిత్రం "నేనే బ్రతుకగలితేనా?" అనే శీర్షికతో తీశారు. దీనికి యోగ్యతాపత్రం యిచ్చి పత్కరించారు. ఒకఅటవీ అధికారి తనకు సంబంధంలేక పోయినా పోలియో రాకుండచేసే మందుతయారు చేయించి అది ప్రచారంలోకి తెస్తాడు. దీనికి వాడిన డాక్టర్ ముందు తన బిడ్డ మీదనే వాడి మంచి ఫలితం సాధిస్తుంది. పోలియోరోగి అయిన ఆ మె మరది విషాదగాథతోపాటు, ఆ మందు ప్రచారంలోకి తెచ్చిన విలేఖరి ప్రేమ కథను జోడించి యీ చిత్రాన్ని చాల మనోహరంగా తయారు చేశారు. జపాను నుండి మొత్తం 6 చిత్రాలు వరకు వచ్చాయి వానిలో ఒక రిక్షావాడి కరుణగాథ చిత్రించే రంగుల చిత్రం ఉత్కృష్టంగా ఉంది. దీనికి 1963 వెనీస్ ఉత్సవాలలో ప్రథమ బహుమతి వచ్చింది.

ఇలాగే ఒక నర్తకి జీవిత గాథలోని విషాద ఘట్టాలు చిత్రించే మరొకచిత్రం కూడ ఒక చలన చిత్రోత్సవంలో బహుమతి పొందింది. మేక్ బెత్ కథవంటి కథ గల-రక్త సింహాసనం అనే చిత్రము ఒక వెత్తబండి వానిని జాలితో ఆదరించే గృహిణి గాథ చిత్రించే 'ఆమె-అతడు' అనే చిత్రము. అద్భుతంగా ఉన్నవి. విలాడంబరంగా పెద్ద విశేషాలు లేని కథలతో జీవితాన్ని ఉన్నదున్నట్టు చిత్రించే జపాను చిత్రాలు చూచి నేర్చుకోవలసిన గుణపాఠాలెన్నో ఉన్నవి. అదేవిధంగా తక్కువ జనంతో, చిన్న కథతో స్టూడియో సెట్టుల అడంబరం లేకుండా. ఎంతో క్లుప్తంగా చక్కని చిత్రాలు తీసిన నేర్పు పోలెండు చిత్రాలలో కనిపిస్తుంది. "నీటిలో పోటు" "ఒకరాత్రి" "గతంలోని కాఫీహౌటల్" అనే చిత్రాలలో చక్కని నైపుణ్యము అభినయములోను చిత్ర నిర్మాణములోను కూడ ప్రస్ఫుటమయింది.

రష్యానుండి వచ్చిన రెండూ చిత్రాలలోను డాన్ నదీతీరపు కథ ఒకటి హామ్లెట్ కథ ఒకటి అభినయంలో అగ్రతాంబులాలన్ని గైకొన్నది. అమెరికా నుండి రెండూ చిత్రాలు వచ్చాయి. కాని వాటిలో ఏవిధమైన కౌశలమూ కనిపించలేదు. ఆర్మీనియా దేశంలో టర్కీ ఆక్రమణ జరిగిన తరువాత ఆదేశీయులు అమెరికా వచ్చి అక్కడ కాలు పెట్టిన గాథమా చిత్రించే "అమెరికా అమెరికా" అనే చిత్రం ఆనాటి కష్టాలను చిత్రించింది మరొక చిత్రంలో బ్రెజిల్ దేశపు సముద్రగాథ చిత్రితమయింది. దీనిలో ఒక గోపాలుడు సాగర కన్యను ప్రేమిస్తాడు. పెళ్ళిచేసుకోబోతే వచ్చిన ఆటంకాలు. అభ్యంతరాలు ఈ చిత్రంలో చిత్రించారు. ఇది అమెరికా సంతగా తీసిన చిత్రంకాదు. మరొక మంచి చిత్రం లేక బ్రెజిల్ తీసిన ఈ చిత్రాన్ని అమెరికా తరపున పోటికి పంపించారు. ఇది ఎవరినీ ఆకర్షించలేక పోయింది. సినిమాపరిశ్రమలో ప్రపంచం అంతటికీ ప్రథమగణ్యతచెందినఅమెరికా నుండి ఒక్క చిత్రమూ భారతీయచలన చిత్రోత్సవంలో ప్రముఖస్థానం పొందకపోవడం ఆశ్చర్యంగానే ఉంది.

బ్రిటన్ విషయంలో ఆమాటఅనడానికి వీలులేదు. బ్రిటన్ నుండి వచ్చిన చిత్రాలు మూడు. నాలుగుకూడా చేదు యుద్ధానికి కింగ్‌డమ్‌లు ఫిల్ముకళలు చేస్తున్న క్రొత్త ప్రయోగాలను తెలుపుతూ ఉన్నవి. ముఖ్యంగా "టామ్‌జోన్స్" అనే వర్ణచిత్రం అన్నివిధాలుగాను అగ్రశ్రేణి చిత్రమనవచ్చును అభినయంలోను, ఆటాటి తీవిక చిత్రణంలోను, అద్భుత సాంకేతిక నైపుణ్యంలోను కూడా ఈచిత్రంఅనేకవిధాలఅగ్రగణ్యత నందుకొన్నది. బ్రిటిష్ చిత్రం "గన్స్ ఎట్ బటాసీ" పోటికి వచ్చినది. ఇది కేవలము ఒక బ్రిటిష్ వీరయోధుని కార్యదీక్షను చిత్రించిందితప్ప మరి యేవిధమైన ఇతర విశిష్టగుణాలను రుజువు చేయలేదు. పోటికి కాకపోయినా ప్రదర్శనకోసం వచ్చిన చిత్రాలు టామ్‌జోన్స్ "శనివారం రాత్రి ఆదివారం ఉదయం" పర్సెంట్ లాల ఉత్తమచిత్రాలు. "శనివారం రాత్రి" ఒక ధ్వనిరూపకమైన చిత్రం. ఆర్థర్ అనే పరివాడు తన జీవితంలో ఏదీ "సీరియస్"గా తీసికోడు. మధువుతోను మగువలతోను చెలగాటాలాడుతూ తన జీవితంలో ఆటవిడుపులాంటి శనివారంరాత్రి గడపుతాడు. చేయకూడనివి చేస్తాడు. ఆదివారం ఉదయం వస్తుంది ఆ మేలుకొలుపుతో బ్రతుకులో మేలుకొంటాడా ఈ చిత్రాన్ని చాల సున్నితంగా సుకుమారంగా నిర్మించి నేటి కార్మిక వర్గంలోని ఆశయాలు ఆదర్శాలు చక్కగా నిరూపించారు. చక్కని చిత్రం బ్రిటన్ తర్వాత చెప్పుకోదగిన సినిమా పరిశ్రమగల దేశం ఫ్రాంసు. సాంకేతికంగా ఈ దేశంలో ఫిలిమ్ పరిశ్రమ సాధించిన విజయాలు మరి యే దేశమూ సాధించ

### శ్రీవాత్సవ

లేదు కథా చిత్రాలలో చాల ధ్వని ప్రధానమైన చిత్రాలు ప్రయోగాత్మకంగా గొప్పవైన దెక్కట్లు తీస్తూనేఉన్నారు కాని మన ఫెస్టివల్‌లో చూసిన మూడు నాలుగు చిత్రాలు స్టంట్సులోను టైటింగ్‌లోనుతమిళ హిందీ చిత్రాలను జ్ఞాపకం చేసేదిగా ఉన్నవి. మ్యాన్ ప్రయ్‌రియో అనే చిత్రంలో మూడు రాతి విగ్రహాలలో ఇమిడియున్న మూలనిధి రహస్యం బయలుపెట్టడంలో అపరాధ పరిశోధక చిత్రం లాగువ మోటారు కారుల వేటలోను, ఆకాశపు గంతులలోను నడచింది. అలాంటిదే మరొక వర్ణ చిత్రం ఫాంటమ్ అనే గజదొంగ ముమగు తొడుగులతో కావలసిన ఆకృతి ధరించి, బందిపోటు దొంగతనాలు, బూటీలు చేసిన కథ చిత్రిస్తుంది దీనిలో పోలీసు అధికారులను అణచివేసిన పద్ధతివాస్యమునుకలిగించేదిగాకూడ ఉన్నది. ఇంకొకచిత్రం అంబరెల్లాస్ ఆఫ్ షెర్ బార్గ్ అనేవంగితచిత్రం. ఒకయువతికి ఆమెను ప్రేమించిన యువకునికి మధ్య నడిచిన ప్రణయగాథ పలించకపోతే ఆమె యింకొక యువకుని, ఈతడు మరొక యువతిని వివాహం చేసికొని స్థిరపడడం కథగా తీసికొన్నది. చిత్రీమంతా పాటలతోనే నడచిన యీ సినిమాలో రంగులదృశ్యాలుమనోహరంగా ఉన్నవి. దీనికి వెనీస్ ఉత్సవాలలో 1964కి ప్రథమ బహుమతి లభించింది

ఇంక ఇతరదేశాలలో ఈజిప్టునుండి వచ్చిన చిత్రం, పర్కాకుండి వచ్చిన చిత్రము, బల్గేరియా యుగస్లేవియాల నుండి వచ్చిన చిత్రాలు బాగానేఉన్నవి. ఇద్దరు సైనికులు-చిన్న పిల్లలను వెంటపెట్టుకొని వారిదేశంలో తల్లిదండ్రులకు తిరిగి వప్పగించే మార్గంలో శత్రువులతో తలపడి చేసిన సాహసకృత్యాలు చిత్రించిన యుగస్లావియాచిత్రం ప్రేమసంఘర్షణ లేకపోయినా ఎంతో విషాదం కలిగించేదిగాఉన్నది. స్వీడన్ నుండి వచ్చిన చిత్రాలలో 'హేమంతశాంతి' అనేది డైరెక్టర్ ప్రతిభ ప్రతి అడుగున ద్యోతకం చేస్తూ ఉన్నది. అణ్వస్త్ర భయంవలన కలిగే అపాయాలను అతి దారుణంగా వర్ణించిన యీ చిత్రంలో డైరెక్టర్ ఇంగ్‌మార్ బెర్గ్‌మన్ అద్భుత చిత్రసృష్టి చేశాడు. ఒక ఆదివారం, చర్చిలో ప్రార్థన చెయ్యాలని మత గురువు బయలుదేరుతాడు. ఆవేళ వైనా అణుశాంతి ప్రయోగిస్తుందని వదంతి పుడుతుంది. అది విని చేపలుపట్టే బైస్తవాడు భయకంపితుడవుతాడు. అతని భార్య ధైర్యం కలిగించి చర్చికి పంపిస్తుంది భయోత్పాతంవల్ల అతడు ప్రాణం విడుస్తాడు. ఈ వార్త అతని భార్యకి చెప్పాలి. మత గురువు బయలుదేరి వస్తూ ఉంటే. అతని కూడ పంతు అమ్మ వస్తుంది. ఏమైనాసరే చర్చికి వెళ్ళి ప్రార్థన చెయ్యాలి. వాళిద్దరూ కలిసి ప్రవేశిస్తారు. అక్కడ ఎవ్వరూ ఉండరు అయినా భక్తి శ్రద్ధలతో ప్రార్థన చేస్తారు ఆ ప్రార్థనయే బ్రతుకుమీద విశ్వాసం కలిగిస్తుంది. ఈ చిత్రాన్ని చూపడంలో దర్శకుడు తన ప్రతిభ ప్రతి చట్రంలోను నిలుపుకున్నాడు స్వీడన్ నుండి వచ్చిన మరొక చిత్రం. ఒక కసాయివాడు తనకంటె పాతికేళ్లు చిన్న అయిన పడుచుపిల్లతో జరిపిన ప్రణయం. దీనిలో విశేషం లేకపోయినా ఈ మోటు సరసాన్ని చూడటానికి జనం విరగబడి వచ్చారు. టిక్కెట్లు దొరకలేదు. జర్మనీనుండి వచ్చిన చిత్రాలలో నాజీదురంతాలను వర్ణించే ఒక సినిమా చాల భయానకంగా ఉన్నది. మరొకటి 'దివిజిట్' అనే నాటకానికి చిత్రీకరణ దీనిలో ప్రసిద్ధనటి మణి ఇంగ్రిడ్ బెర్గ్‌మాన్ అద్భుతంగా అభినయించింది. ఒక ధనవంతురాలయిన జమీందారిణి తన గ్రామం విడిచిపెట్టి 20 యేండ్ల తర్వాత ఆ గ్రామంవచ్చి-పదిమిలియను డాలర్లు గ్రామస్తులకు మరో పది మిలియన్ డాలర్లు గ్రామానికి ఇస్తానని ప్రలోభపెడ్తుంది. అయితే దానికి బదులు అన్యాయంచేసిన ఒక దుర్మార్గుని శిరస్సు ఖండించి ఇమ్మని కోరుతుంది. ముందు వెనుకాడినా, ఆ శిరస్సు ఇవ్వడానికి ఆ గ్రామస్థులు ఒప్పుకుంటారు. చివరికి ఆమె తనిని తమించి వివిధమైన శిక్షకూడ విధించకుండగనే వెళ్ళిపోతుంది అభినయంలో అత్యంత చాకచక్యం చూపిన ఈ చిత్రం ప్రేక్షకులను ముగ్ధులుగా చేసింది.

ఇతర దేశాలనుండి వచ్చిన చిత్రాలలో హాంగ్ కాంగ్ నుండి వచ్చిన 'లవర్స్ రాక్' చాల చక్కని చిత్రం. ఇద్దరు పురుషులు ప్రేమించిన స్త్రీ ఆడి మూడు స్తంభాలాట అయినా. మలయాలోని ఒక రేవుపట్టణంతో పడవవాళ్ళ జీవితాన్ని చిత్రించే ఈ వర్ణచిత్రం ఎంతో మనోజ్ఞంగా ఉన్నది.

షార్ట్సులో - చాల చక్కని చిత్రాలు వచ్చాయి. అంతర్జాతీయ వ్యాయస్థానం గూర్చిన చిత్రం 1, 2 3అని అంకెల చరిత్ర తెలిపే చిత్రం. 'హ్యూమన్ డచ్చ్' అని సర్రియనిస్టు దృశ్యాలతో తీసిన చిత్రాలు పోటికి కాకపోయినా ప్రదర్శన నిమిత్తం యెన్నిక

(మిగతా 4వ కాలంలో)

పద్మశ్రీ వారి "ప్రేమించుచూడు"లో కాంచన, జగ్గయ్య

## "రహస్యం"లో మల్లాది వారి నాలుగు పాటలు

లలితాశివజ్యోతి వారి ఈస్ట్‌మన్ వర్ణ చిత్రం "రహస్యం"లో మల్లాది నాలుగుపాటలు వ్రాశారు. పాటలో రెండింటి రికార్డింగ్ పూర్తిఅయినది. "తిరుమలపురివాసా, దివ్య మందహాసా" అనే పాటను ఘంటసాల మనోహరంగా పాడారు. ఘంటసాల,కోమల,వైదేహి, పద్మ, సరోజిని కలిసి "లలితాభవ నిలయ" అనే దేవీస్తోత్రాన్ని పాడారు. "శ్రీ లలితాశివజ్యోతి" అనే దేవీస్తోత్రాన్ని "ఆనందకృష్ణ" అనే తత్వాన్ని త్వరలో రికార్డుచేస్తారు.

"ఛండీస్తోత్రం" లోని "యాదేవి మధుకైట..."కుమారస్వామివంచరశ్శాపళినుండి "షడాననం చందనలిప్తగాత్రం" అనేరెండు శ్లోకాలను మాధవ పెద్ది భావయుక్తంగా చదివారు.

నటీనటవర్గం; ఎ. నాగేశ్వరరావు. ఎస్వీ రంగారావు, గుమ్మడి, కాంతారావు, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య బి, సరోజాదేవి. జి. వరలక్ష్మి, గిరిజ. మార్యకాంతం కాక మరి ఆరుగురిని నియమించుకోవలసివున్నది

పాటలన్నీకూడా మల్లాది రామకృష్ణశాస్త్రివే. సంభాషణలు సదాశివబ్రహ్మం కళ టి. వి. ఎస్. శర్మ. ఫోటోగ్రఫీ పి. ఎల్. రాయ్. సంగీత దర్శకత్వం ఘంటసాల, నృత్యాలు, వెంపటి దర్శకుడు వేదాంతం రాఘవయ్య.

ఈ చిత్రంలో ఒక విశేషం 15 నిమిషాలపాటు సాగే కూచిపూడి భాగవతం భారియెత్తున నిర్మాణమవుతున్న ఈ చిత్రం ఉగాది ప్రాంతంలో పెట్ల మీదకు వెడుతుంది. ఈ చిత్రాన్ని చిరస్మరణీయం చేయాలని నిర్మాత శంకర్ రెడ్డి ఆశాంతిస్తున్నారు.

* * *

### నిర్మాతగా జాయ్‌ముఖర్జీ

సంవత్సరాది రోజున జాయ్‌ముఖర్జీ తన స్వంత నిర్మాణాన్ని ప్రారంభించారు. దానికి అయనే దర్శకత్వం వహిస్తున్నారు.

మాంగల్యమే మగువధనంలో ఎస్. వి. రంగారావు

## "మాంగల్యమే మగువ ధనం"

శ్రీనివాస్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి సాంఘిక చిత్రం మాంగల్యమే మగువ ధనం ఫిబ్రవరి 19వ తేదీవాడు జంటనగరాలలో మూడు థియేటర్లలో విడుదలవుతున్నది.

## సమీక్ష:

### ఉయ్యాల-జంపాల

"యవ్వనం ఊయలలాంటిది. నిగ్రహం ఉంటే నింగినీ తాకవచ్చు. తొట్రుపడితే నేలనూ కూలవచ్చు. ఎలాంటివారికైనా వయసులో మనసు "ఉయ్యాల జంపాల"లా ఊగడం సహజం".

ఈ సందేశాన్ని అనుపమ చిత్ర "ఉయ్యాల - జంపాల"దర్శకుడు చేసిన ప్రయత్నం సఫలమైంది. ఈ చిత్రంలో ఎక్కువభాగం పల్లెటూరి వాతావరణంలోనే ఔట్ డోర్ షూటింగ్ జరిగింది ఏ హంగులూ లేకుండా నిరాడంబరంగా నిర్మాత, దర్శకుడు ఇటువంటి పాంఘిక చిత్రాన్ని ప్రేక్షక లోకానికి అందచేశారు

ఒకే కడుపున పుట్టకపోయినా చిన్నప్పటి నుంచీ మధు, రవి స్నేహం అన్నదమ్ముల్లా పెరిగారు. అయితే జీవితంలో ఇద్దరి అభిరుచులు భిన్నాలు. తిరువాళ్ళలో వేర్వేరు పందర్భాలలో మధు, రవి వల్లె పడుచు శశిరేఖతో కారణ పడతారు. అదృష్టం కలసివస్తే ఆ అమ్మాయినే వివాహమాడి సుఖిస్తానని రవి అంటాడు. తనకు కారపడ్డ అయువతి శశిరేఖనని మధుకు తెలియదు. స్వభావసిద్ధంగా "అందిన పుష్పాన్ని ఆఘ్రాణించి విడిచిపెయాలి. నిజంగా ఆ అమ్మాయే తిరిగి కళ్ళబడితే తనదే సరైన మార్గమని నిరూపిస్తా"నని మధు సవాల్ చేస్తాడు. అంతకుముందే ఎందరో కన్యలను మోసంచేసి వారిని వాళ్ళనం చేస్తాడు మధు. అట్టివారిలో సుశీల ఒకతె. తన పేరురవి అని తనకన్నుడు పేరు చెప్పి అనాథాశ్రమంలో ఉన్న సుశీలను పెండ్లి చేసుకుని ఆమెకు ద్రోహంచేస్తాడు లేనిపోని చాడీలు చెప్పి రవిని ఇంట్లోనుండి వెళ్ళగొట్టిస్తాడు. తంతాలు పన్ని రవిప్రేమించిన శశిరేఖను వివాహం చేసుకోవడానికి కుయుక్తులు పన్నుతాడు. అయితే చివరికి మధు ద్రోహబుద్ధి వెల్లడై అతని అన్యాయాలూ ఆక్రమాలూ అంతమౌతాయి. చివరకు మధు సుశీలను, రవి, శశిరేఖలు ఒకటై కథ సుఖాంతమౌతుంది.

చిత్రం చాలా నిడివైనదైనా విసుగు పుట్టదు. పెండ్యాల సంగీతం, హిందీ సినీ టలు కాలేలు, పాశ్చాత్య సంగీతధోరణులూ కనిపించి నా మొత్తం మీద బాగుంది. ఆరుద్ర వ్రాసిన పాటలు చాలా బాగున్నాయి. ముఖ్యంగా జాలి మురళీకృష్ణ పాడిన నేపథ్యగానం "నీటిలోన తెరటాలు-పరువిడిచిపోవు" అన్న పాట ఘంటసాల, సుశీల పాడిన "కొండగాలి తిరిగింది-గుండె వూసులాడింది." అన్న పాట చాలా బాగున్నాయి. ఛాయాగ్రహణం, శబ్దగ్రహణం పరవాలేదు.

"పిక్నిక్ నైట్"లో అక్కడక్కడ లోపాలున్నాయి. నటన విషయంలో అగ్రతాంబూలం గుమ్మడిదే. కృష్ణకుమారి, జగ్గయ్య, ప్రభాకరరెడ్డి, వాసంతి. బాగా నటించారు. మీనాకుమారి. మార్యకాంతం, రమణారెడ్డి, నటనలు పాత్రోచితంగాఉన్నాయి. చలం హాస్యం బాగున్నా అతని నటనా పొమ్మన్నాన్ని పూర్తిగావినియోగించుకోవడం జరగలేదనక తప్పదు. మొత్తం మీద మంచి చిత్రం.

ఇప్పుడు ఈ చిత్రం జంటనగరాలలో అలంకార్, జమరుద్, థియేటర్లలో నడుస్తున్నది.

కృష్ణమూర్తి

## పతిత-పావని

(శివ పేజీ తరువాయి)

లేనప్పుడు ఏమవుతుంది. నిన్న మనల్ని వాడు అనుసరించటం ఏమీ తెలియని వాడిలా పసిగట్టటంవల్ల ఇలా సమయానికి రాగలిగాము. ఇకనీకొచ్చిన భయం లేదు." ధైర్యం చెప్పబోయాడు.

"అది కాదండీ! అదుర్మార్గుడు.... ఒక్కతుణం అలస్యమైతే మీకన్యాయం జరిగిపోయేది...." అతి కష్టంమీద రోదనలో నమ్మితమై వినవచ్చాయి ఆ మాటలు.

"పిచ్చిదానా! నీవేదనకదా కారణం ఒకవేళ ఆలా జరిగినా అందులో నీ తప్పిదం లేనప్పుడు నాకన్యాయం చేసినదాన వెలా అవుతావు? వెర్రి ఆలోచనలు కట్టిపెట్టి జరిగింది మర్చిపో" ప్రేమమూర్తిని దైవ స్వరూపాన్ని పాఠాత్కరించ గలిగిందా సమయంలో మాధవుని దరహాస వదనంలో.

అతని మంచితనం రాధ పోటమాటరానీయకుండా చేసింది. అతని రెండు కాళ్ళనూ వాటేసుకుని కృతజ్ఞతా పూర్వకంగా బాష్పజలంతో మాధవుని పాదాభిషేకం చేసింది.

* * *

ఈ సంఘటన జరిగి వారంరోజులు గడిచాయో లేదో విశాఖనుంచి మూర్తి లేఖ చేరింది మాధవునికి.

"మాధవా! నిన్నెలాఅభినందించాలో తెలియటం లేదురా. మా చెల్లెమ్మ అక్కడజరిగిన సంఘటనా వివరాలు పూసగుచ్చినట్లు వివరించింది. ఆ స్థితిలో స్వమాత్రం హృదయ విశాలత లోపించిన వారైనా, ఎంత ఆదర్శవాదేనాయినా ఆదర్శ దాంపత్యాన్ని చిన్నాభిన్నం చేసుకోవటం తథ్యం. నీవు మానవమాత్రుడవుకావు. పతితలను ఉద్ధరించటమేకాదు వారిని తిరిగి పతివావర్థలోకి పడద్రోయకుండా చూపే నీ ఔదార్య గుణమే మా రాధ పావనిగా మారటానికి కారణం.

"మాధవా! మా రాధ ఏమన్నదో తెలుసా? అన్నయ్యా! నా శరీరాన్ని ముక్కలుముక్కలుగా తరిగి మీ బావగారి పాదాలపై కుప్పపోసినా అయన దుడ్డాన్ని తీర్చుకోలేను. నీలాంటి అన్నయ్యా. మీ బావగారిలాంటి భర్త దొరకటం ఎన్నిజన్మల ఫలమో అంటిరా. ఆమె నిజంగా పావనియేకాదురా. పావనవనితల్లో పునీతురాలు. మీపావన దంపతుల దర్శనభాగ్యానికి కొద్ది రోజుల్లోనే రాబోతున్న

నీ ప్రియమిత్రుడు

"మూర్తి".

ఉత్తరం చదవటం ముగించిన మాధవుడు అప్పుడే వంటగదినుంచి హాలులోకి అడుగిడుతున్న రాధకు ఎదురేగి కట్టుకి తెగిన ఆనందంతో "రాధా" అంటూ తన బాహువుల్లో బంధించివేశాడు ఆయోమయంలోపడ్డ ఆమె అతని ఆనందానికి అడ్డుచెప్పకుండానే-

"మరి పనిపాపలై పోతున్నారు విశేషమేమిటో?"

"మీ అన్నయ్య వస్తున్నాడు రాధా"

"ఆ నిజంగానేనా?"

"రాధా! నిమ్మ ఎలా స్తుతించాలో నాకు తెలియటంలేదు నా ఆదర్శాన్ని బలం చేకూర్చి నీ ప్రవర్తనతో కులాంతలుకూడా పాటిరాని పతివ్రతతో పునీతురాలవయ్యావు. ఈ నాడు నిజంగా పావనివిరాధా"అంటూఆమెను లతలా పెనవేసుకుపోయాడు:


జూపిటర్

రోలింగ్‌షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-7-178. బాకారం. హైదరాబాద్
ఫ్యాక్టరీ: పి-28 సనత్‌నగర్
ఫోన్లు: 85942, 89089

for finer floorings
BTC TILES
Bombay Tiles & Cement Works
OFFICE:62.MAHATMA GANDHI ROAD
SECUNDERABAD -3
PHONE NO. 75521-75604

# సూపర్-మిన్‌డిఫ్‌తో

పాలకేంద్రాల ద్వారా మీ లాభాలను పెంపొందించుకొనండి

పశువుల కొరకు కేంద్రీకరింపబడిన, పుష్టినొసగే ఖనిజ ఆహార పదార్థము





సూపర్-మిన్‌డిఫ్ పశువులు ఎక్కువ తీతలు యీనేలా చేస్తుంది. తీతల మధ్యకాలము తక్కువ అయ్యేలా చేస్తుంది.
సూపర్-మిన్‌డిఫ్ రోగాలను, క్రిమికీటకాలను ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది.
సూపర్-మిన్‌డిఫ్ ఎముకలను దృఢపరుస్తుంది.
సూపర్-మిన్‌డిఫ్ పాల ఉత్పత్తిని అత్యధికంగా పెంపొందిస్తుంది.
భారత దేశమందంతటా; కెమిస్టుల వద్ద 1, 10 మరియు 50 కిలోగ్రాముల పేకెట్లలో లభిస్తుంది

బూట్స్ ప్యూర్ డ్రగ్ కంపెనీ (ఇండియా) ప్రైయివేట్ లిమిటెడ్
NAS 6330


## సారథిలో ముమ్మరంగా షూటింగ్ కార్యక్రమం

శ్రీసారథీ స్టూడియోలో కాల్‌షీట్లు ఒత్తిడి రోజురోజుకీ బాగా పెరుగుతున్నది, పలువురు మద్రాసు నిర్మాతలు హైదరాబాదులో చిత్రాలు నిర్మించడానికి సంకల్పించడం నగరంలో ఇదొక్కటే స్టూడియో కావడం ఈ రద్దీకి కారణం.

రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మాత తిమ్మారెడ్డి కృష్ణమూర్తి తమచిత్రాన్ని షూటింగ్ సారథీలో బహుశా ఏప్రిల్‌లో ప్రారంభించవచ్చు.

ప్రత్యగాత్మకు చెందిన ఆత్మాఆర్ట్స్ వారు తమ తొలిచిత్రాన్ని సారథీలోనే నిర్మించదలచారు. ఈ సాంఘిక చిత్రానికి ఇంకా నటవర్గాన్ని ఎన్నుకోలేదు.

"మంచిమనిషి" నిర్మించి మంచిపేరు తెచ్చుకున్న ఛాయాచిత్ర వారు కూడా తమ తర్వాత చిత్రాన్ని సారథీలోనే నిర్మించదలచారు. ఈ చిత్రానికి పేపర్ వర్క్ ఇప్పుడు జరుగుతున్నది.

* * *

### "భక్త పోతన"

భారత ఫిలిమ్స్‌వారు "భక్తపోతన" చిత్రాన్ని తిరిగి నిర్మిస్తున్నారు. దీనిలో రామారావు సావిత్రి ప్రముఖ పాత్రధారులు దర్శకుడు రామినీడు.

## నాలుగు 'విజయ' చిత్రాలు

విజయవారి ద్విభాషాచిత్రం "సత్యహరిశ్చంద్ర" దాదాపుపూర్తికావచ్చింది. ఇంకో రెండు మూడు నెట్ల పనిమాత్రం మిగిలివుంది. ఈ నెల పై నెలలో మొత్తం షూటింగ్ పూర్తికాగలదని తెలుస్తున్నది. కె. వి. రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, ముక్కామల, రమణారెడ్డి, రేలంగి, రాజబాల, నాగయ్య, మిక్కిలినేని. బాలకృష్ణ, నల్లరామమూర్తి, మాస్టర్ బాబు, ఎస్. వరలక్ష్మి మొదలైనవారు నటిస్తున్నారు. పింగళి నాగేంద్రరావు పాటలూ మాటలూ వ్రాయగా పెండ్యాల సంగీతం కళ గోఖలే కళాధర్. ఛాయ కమల్ ఘోష్.

"దైవత్తాయ్" అనే తమిళచిత్రాన్ని ఆధారంగా తీసుకొని విజయ వారు నిర్మించతలపెట్టిన సాంఘికచిత్రం వచ్చే ఆగస్టులో ప్రారంభం కానున్నట్టుగా తెలుస్తున్నది. టి.వి. నరసరాజు మాటలూ పింగళి నాగేంద్రరావు పాటలూ వ్రాశారు. తాపీచాణక్య దర్శకత్వం వహించే ఈ చిత్రంలో ఎన్.టి. రామారావు ప్రధానభూమిక ధరిస్తారు.

"రాముడు-భీముడు"ను ఆధారంగా తీసుకొని విజయవారు తమిళంలో చాణక్య దర్శకత్వంలోనే "యంగపిట్టు పిళ్ళై"ను నిర్మించారు. ఇది ఇస్ట్‌మన్ కలర్ చిత్రం ఎమ్. జి. రామచంద్రన్ పరోజాదేవి, ఎస్. వి. రంగారావు, నంబియార్ మొదలైన వారు ఇందులో నటించారు. గతనెలలో ఈ చిత్రం విడుదలయి అతి విజయవంతంగా నడుస్తున్నది. ఈ విజయాన్ని పురస్కరించుకొని విజయవారు ఇదే చిత్రాన్ని హిందీలోకూడా నిర్మించనున్నారు. ఈ చిత్రాన్ని కూడా చాణక్యే డైరక్టు చేస్తారని దిలీప్‌కుమార్ ద్విపాత్రాభినయం (నాయకుడు) చేస్తారని తెలుస్తున్నది.

### సావిత్రి అదృష్టం

ఈమధ్య సావిత్రికి లభించిన న్నీ ఉత్తమపాత్రలు తెలుగు సినీరంగంలో మరే యితరనటికీ లభించలేదు. నటీనటులు ఎంత బహుముఖ ప్రజాజ్ఞానంలైనప్పటికీ వారి ప్రతిభను ప్రదర్శించడానికి తగు అవకాశం దొరకనప్పుడు వారి శక్తి సామర్థ్యాలు రాణించవు. ఈ విధంగా చూచినప్పుడు సావిత్రి అదృష్టవంతురాలనే చెప్పాలి. పాండవ వనవాసం, మమంగళి, నాదీ ఆడజన్మే వంటి ఇటీవల విడుదలైన చిత్రాలు సావిత్రికి ఒక వరంవంటివి. పి.ఎ.సినీవారు ఇప్పుడు నిర్మిస్తున్న కొత్తచిత్రం కూడా సావిత్రికి ఒక మహాదవకాశం, అందులో ఆమె పాత్ర విశిష్టమైనది. ఈ చిత్రంలో ఆమెకోసం చాళరథి వ్రాసిన పాటను త్వరలో చిత్రీకరిస్తున్నారు. ఈ ఒకపాటే సావిత్రి ఆన్యసామాన్యమైన ప్రతిభకు చక్కటి నిదర్శనంగా ఉంటుందని అంటున్నారు. చిత్రంలోని ఇతరనటీనటులలో నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, రమణారెడ్డి, హేమలత ఉన్నారు. జయలలిత అనే కొత్తనటిని పరిచయం చేస్తున్నారు. దర్శకుడు ప్రత్యగాత్మ.సంగీతం టి. చలపతిరావు పాటలు: ఆత్రేయ. చాళరథి కథాసంవిధానం, యద్దనపూడి మనోచరితాణి.

(శివ కాలం తరువాయి)

చేసినవి. పోటికి వచ్చినవాటిలో తుఫాను చిత్రించే క్యూబా చిత్రం గొప్పగాఉంది జపాను వ్యవసాయంగూర్చి నిరియా కళలుగూర్చి ఈజిప్టు పరిశ్రమలగూర్చి, ఆండలూషియా రాత్రుల గూర్చి, కెనడాలోని కేనన్ గూర్చితీసినచిన్న చిత్రాలు కన్నులకు విందు చేసేవిగానే కాక మన దేశీయులు తెలుసుకోవలసిన అనేక నూతనాంశాలు చక్కగా తెలియ